క్లుప్తంగా

నేడు పంచాంగం ఆవిష్కరణ

నల్లగొండ రూరల్ : ఆర్జాలబావి గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవస్థానంలో ఆదివారం ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సైదిరెడ్డి పంచాంగాన్ని ఆవిష్కరిస్తారని భక్తాంజనేయ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు సిరిప్రగడ శ్రీనివాసశర్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

'కమిషనర్‌ను తొలగించాలి'

మునుగోడు : టీఎస్‌పీఎస్సీ కమిషనర్‌ను వెంటనే విధుల నుంచి తొలగించాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి తిరిపారి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శనివారం మునుగోడులోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సంఘం మండల ఉపాధ్యక్షుడు పుల్కరం ఆంజనేయులు, ఈదులకంటి కైలాస్, లింగస్వామి, విజయ్ పాల్గొన్నారు.

సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

మర్రిగూడ : టీఎస్‌పీఎస్సీ ప్రశ్నాపత్రాల లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌తోపాటు సభ్యులందరినీ తొలగించాలన్నారు. ఆయన వెంట టీడీపీ మండల కన్వీనర్ దోమల వెంకటయ్య, పగడాల లింగయ్య, పుష్పాల యాదయ్య, మెట్టు శ్రీకాంత్, కొట్టం జంగయ్య, దేవరకొండ సత్తయ్య, ముత్యాలు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

చండూరు : చండూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2022–23 విద్యాసంవత్సరానికిగాను తెలుగు సబ్జెక్టు బోధించేందుకు (అతిథి అధ్యాపకులు) ఆసక్తి కలిగిన, అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. నర్సింహ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. సంబంధిత సబ్జెక్టులో పీజీలో 55 శాతం మార్కులతో ఉత్తీర్ణత కలిగి ఉండాలని, ఎస్సీ, ఎస్టీలకు 50 శాతం మార్కులు ఉండాలని తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ నెల 24 తేదీ సాయంత్రం 4.30 లోపు కళాశాలలో దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

'అర్హులకే స్వయం ఉపాధి రుణాలు మంజూరు'

నల్లగొండ టూటౌన్ : అర్హులైన వారికే స్వయం ఉపాధి రుణాలు మంజూరు అవుతాయని మున్సిపల్ కమిషనర్ కేవీ. రమణాచారి అన్నారు. శనివారం నల్లగొండ పట్టణంలోని టౌన్ హాల్‌లో సబ్సిడీ రుణాల కోసం మైనార్టీలకు నిర్వహించిన ఇంటర్వ్యూలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పించడానికే ప్రభుత్వం సబ్సిడీ రుణాలు అందజేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ కార్పొరేషన్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ రియాజ్, వివిధ బ్యాంకుల అధికారులు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

బొడ్రాయి ఉత్సవాలు ప్రారంభం

మునుగోడు : మండలంలోని చీకటిమామిడి గ్రామంలో బొడ్రాయి ద్వితీయ వార్షిక ఉత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. గ్రామస్తులు ముత్యాల దేవతతో పాటు ఇతర దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

జన చైతన్య యాత్రను విజయవంతం చేయాలి

చండూరు(గట్టుప్పల) : సీపీఎం ఆధ్వర్యంలో జరిగే జన చైతన్య యాత్రను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం అన్నారు. శనివారం గట్టుప్పల మండల కేంద్రంలో యాత్ర పోస్టర్లను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. సీపీఎం మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం, చాపల మారయ్య, బొట్టు శివకుమార్, కర్నాటి సుధాకర్, కాకునూరి నగేష్, ఖమ్మం రాములు, శ్రీశైలం, యాదగిరి, బండ యాదయ్య, భిక్షం, ఖమ్మం రాములు, లక్ష్మయ్య, రబ్బాని, భిక్షమయ్య తదితరులు ఉన్నారు.

కనీస వేతనం అమలు చేయాలని ధర్నా

నల్లగొండ టౌన్ : గ్రామీణ ప్రాంతాల్లో గొర్రెలు, మేకలు, గేదెలకు వైద్యసేవలను అందిస్తున్న పశుమిత్రలకు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం స్థానిక డీఆర్‌డీఏ కార్యాలయం ఎదుట పశుమిత్రలు ధర్నా నిర్వహించారు. అనంతరం కార్యాలయం ఏఓకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ సంఘం అధ్యక్షురాలు పి.మనీషా, ప్రధాన కార్యదర్శి అండెం సునీత, ఎస్‌కె హస్మ, జె.రాధిక, సీహెచ్ దుర్గా భవాని, శ్రీదేవి, జానకమ్మ, ఎస్.సంధ్య, నాగమణి, ప్రవళిక, లక్ష్మీదేవి, వాణి పాల్గొన్నారు.

శతకోటి శ్రీరామనామ జపం

రామగిరి(నల్లగొండ) : బీట్ మార్కెట్‌లో గల శ్రీ వాసవీమాత ఉమామహేశ్వరస్వామి సహిత రామకోటి స్థూప ఆలయంలో శనివారం రాత్రి శతకోటి శ్రీరామనామ జపం నిర్వహించారు. హనుమాన్ జయంతి సందర్భంగా వందకోట్ల జప నామ కార్యక్రమం నిర్వహించగా ఇప్పటివరకు 40 కోట్ల జప నామం పూర్తయిందని ఆలయ చైర్మన్ బండారు వెంకటేశ్వర్లు తెలిపారు. రాజేశ్వర్‌రావు, సత్యనారాయణ, జ్యోతి, విజయలక్ష్మి, పద్మ, హైమావతి, ధనలక్ష్మి, జయమ్మ, రాజేందర్, వెంకటేశ్వర్లు, రాంమూర్తి పాల్గొన్నారు.

ప్రారంభానికి నోచుకోని 'డబుల్' ఇళ్లు

- పానుగోడులో ఇళ్ల నిర్మాణం పూర్తయి మూడేళ్లు
- నిర్వహణ లేకపోవడంలో మొలిచిన కంపచెట్లు
- తాళాలు ధ్వంసం చేసి ఆక్రమించిన కొందరు గ్రామస్తులు





పానుగోడు గ్రామంలో పిచ్చిమొక్కలు, కంపచెట్ల మధ్య ఉన్న డబుల్ బెడ్‌రూం ఇళ్లు

కనగల్ : మండలంలోని పానుగోడు గ్రామంలో 2019లో సుమారు రూ.4 కోట్ల వ్యయంతో డబుల్ బెడ్‌రూం ఇళ్లను నిర్మించారు. ఇళ్ల నిర్మాణం పూర్తయి నప్పటికీ ఇప్పటివరకు పంపిణీ చేయలేదు. అర్హుల ఎంపిక కోసం అధికారులు రెండుమార్లు దరఖాస్తులు స్వీకరించి ఇంటింటి సర్వే చేపట్టారు. మొత్తం 75 ఇళ్లకు 336 దరఖాస్తులు రావడంతో అర్హుల ఎంపిక అధికారులకు సవాల్‌గా మారింది. ఇటీవల లబ్ధిదారుల ఎంపిక చేసినట్లు అధికారులు చెబుతున్నప్పటికీ జాబితాలో అనర్హులు ఉన్నరంటూ పలువురు గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఇళ్లను ఆక్రమించిన గ్రామస్తులు

డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం పూర్తయి మూడేళ్లు దాటుతున్న పంపిణీ చేయకపోవడంతో స్థానికులు ఇళ్లను ఆక్రమించుకున్నారు. మొత్తం 75 ఇళ్లు ఉండగా.. 35 ఇళ్లల్లో గ్రామస్తులు అనధికారికంగా నివాసం ఉంటున్నారు. మరికొంత మంది తమ సొంత పనులకు ఇళ్లను వాడుకుంటున్నారు. ఆ ఇళ్లల్లో వడ్లు, పత్తి నిల్వ చేసుకుంటున్నారు.

ధ్వంసమైన డోర్లు, కిటికీలు

ప్రారంభానికి ముందే చాలా ఇళ్లలో డోర్లు, కిటికీలు ధ్వంసమయ్యాయి. సింథటిక్ వాటర్ ట్యాంకులు పనికిరాకుండా పోయాయి. మెయింటెనెన్స్ లేకపోవడంతో ఏపుగా పెరిగిన చెట్లు, చెత్తాచెదారంతో ఇళ్లు శిథిలావస్థకు చేరుకుంటున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొందరు ఆ ఇళ్ల ఆవరణలో మద్యం సేవిస్తూ, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుని అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూం ఇళ్లను త్వరగా పంపిణీ చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పేదలకు పంపిణీ చేయాలి



మా గ్రామంలో 75 ఇళ్లను నిర్మించి ఏళ్లు గడుస్తున్నాయి. అధికారులు రేపు, మాపు పంపిణీ చేస్తామంటున్నారు. ఇళ్లను ఎప్పుడు ఇస్తారో అని ఎదురుచూస్తున్నాం. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇళ్లను పేదలకు పంపిణీ చేయాలి.

–బొందు పార్వతమ్మ

అర్హులకు అందించాలి



మాకు ఇల్లు, భూములు ఏమీ లేవు. రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి. గ్రామంలో భూమి, ఇల్లు లేని వారిని అధికారులు గుర్తించి అర్హులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు అందజేయాలి. ఇప్పటికే కట్టిన ఇళ్లలో కంపచెట్లు మొలిచి అధ్వానంగా తయారయ్యాయి.

– పులకరం సునిత, పానుగోడు

త్వరలో పంపిణీ చేస్తాం

పానుగోడు గ్రామంలో 75 ఇళ్లకు గాను 336 దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తు పెట్టుకున్న ప్రతి ఇంటి వద్దకు వెళ్లి సర్వే చేశాం. వీరిలో 89 మంది అర్హులను ఇప్పటికే గుర్తించి తుది జాబితా తయారు చేశాం. త్వరలో గ్రామంలో గ్రామసభ నిర్వహించి అర్హులకు ఇళ్లను పంపిణీ చేస్తాం.

–శ్రీనివాస్‌రావు, కనగల్ తహసీల్దార్

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నల్లగొండ టౌన్ : ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను దశల వారీగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. శనివారం డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో తెలంగాణ మెడికల్ అండర్ పబ్లిక్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ బీఆర్‌పీవీ అనుబంధ సంస్థ హెచ్ 1 జిల్లా శాఖ క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన మహిళా ఉద్యోగులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సైదిరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. అన్నిమల్ల కొండల్‌రావు, యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కర్నాటి సాయిరెడ్డి, రాష్ట్ర జనరల్ సెక్రటరీ సుదర్శన్, సత్యనారాయణ, రాజశేఖర్, జిల్లా అధ్యక్షుడు మత్స్యగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పు శంకర్, లూర్దుమేరీ, సుజాత, మేరీ, సీతా, జ్యోతి, పురుషోత్తంరాజు, కలీముల్లా, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి



క్యాంపస్ మార్ట్‌ను ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్

రామగిరి(నల్లగొండ) : విద్యార్థులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఎన్జీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఘనశ్యామ్ అన్నారు. ఎంజీఎన్‌ఆర్‌సీ పిలుపు మేరకు శనివారం కళాశాలలో విద్యార్థులతో క్యాంపస్ మార్ట్ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు తయారు చేసిన తెలంగాణ వంటకాలు, సేంద్రియ ఎరువులు, చేనేత ఉత్పత్తులను స్టాల్స్‌లో ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు స్వయంగా వస్తువులు తయారు చేసి మార్కెటింగ్ చేసుకునేలా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమన్నారు. పర్యావరణ ప్రేమికుడు సురేష్‌గుప్తా, ప్రకృతి వ్యవసాయ రైతు ఏ.అంజిరెడ్డి మాట్లాడుతూ పర్యావరణహితమైన సేంద్రియ పద్ధతిని పాటించి వస్తువులు ఉత్పత్తి చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అంతటి శ్రీనివాస్, ఐక్యూసీ కోఆర్డినేటర్ డాక్టర్ ప్రసన్నకుమార్, డాక్టర్ శ్రీలం యాదగిరి, కృష్ణయ్య, వేణుయాదవ్, ఎస్.శ్రీనాథ్‌పటేల్, శివరాణి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, నాగరాజు, దుర్గప్రసాద్, యాదగిరిరెడ్డి, ప్రవీణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కులను పరిరక్షించాలి



శాలిగౌరారం : పెర్కకొండారంలో సమావేశంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

కట్టంగూర్ : బాలల హక్కులను పరిరక్షించేందుకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సువర్ణ అన్నారు. శనివారం మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన గ్రామ బాలల పరిరక్షణ కమిటీ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో బాల్య వివాహాలు జరగకుండా, బాలలందరూ బడికి వెళ్లేలా, బాలలపై ఎలాంటి వేధింపులు జరగకుండా కమిటీ సభ్యులు చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెనగోని సతీష్, శ్రీవిద్య, అంగన్‌వాడీ టీచర్ పద్మ, భిక్షమమ్మ, ఆశ వర్కర్లు, వార్డు సభ్యులు కాపుగొంటి గోపి, నిమ్మల యాదయ్య ఉన్నారు.

శాలిగౌరారం మండలంలో..

శాలిగౌరారం : బాలల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని పెర్కకొండారం సర్పంచ్ మాచర్ల మైసమ్మ అన్నారు. శనివారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు కోసం ఐసీడీఎస్, వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి, మహిళా సంఘాల నేతృత్వంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన, బాలకార్మికులు లేని సమాజ నిర్మాణం, బాలలు బడిలో ఉండేవిధంగా చర్యలు తీసుకోవడం, బాలలపై వేధింపులు జరుగకుండా బాలల పరిరక్షణ కమిటీలు పర్యవేక్షణ చేయాలన్నారు. అనంతరం బాలల పరిరక్షణ కమిటీని నియమించారు. కమిటీ చైర్మన్‌గా సర్పంచ్ మాచర్ల మైసమ్మ, కన్వీనర్లుగా అంగన్‌వాడీ టీచర్లు మంగమ్మ, సరిత, మల్లమ్మ, సభ్యులుగా ఏఎన్‌ఎం జయమ్మ, పంచాయతీ కార్యదర్శి సుజాత, బాలల తల్లులు, మహిళా సంఘాల ప్రతినిధులు కవిత, మమతలు నియమితులయ్యారు.

బీఆర్‌ఎస్ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యే గాదరి కిశోర్

శాలిగౌరారం : బీఆర్‌ఎస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. భైరవునిబండ గ్రామానికి చెందిన సుమారు 50 మంది పలు పార్టీల నాయకులు శుక్రవారం రాత్రి ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ సమక్షంలో సూర్యాపేటలోని మంత్రి జగదీశ్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో బీఆర్‌ఎస్‌పార్టీలో చేరారు. వారికి ఎంపీ, ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పార్టీలో చేరిన వారిలో ఉప సర్పంచ్ వాడపల్లి సాయిలు, విద్యాకమిటీ చైర్మన్ వాడపల్లి నర్సింహ, కట్టెల యాదగిరి, నక్క యాదయ్య తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్న, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దండ నర్సిరెడ్డి, మాజీ డైరెక్టర్ ఏమిరెడ్డి నర్సిరెడ్డి, మాజీ సర్పంచ్ ఈదులకంటి యాదయ్య, రవీందర్‌రెడ్డి, రవి, శంకర్, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

నల్లగొండ రూరల్ : విద్యుదాఘాతానికి గురై నల్లగొండ మండలంలోని రసూల్‌పురం గ్రామంలో ఐతం లింగయ్యకు చెందిన పాడి గేదె శనివారం మృతి చెందింది. వివరాలు.. ఈదురుగాలికి విద్యుత్ తీగ తెగి పడి వేప చెట్టుకింద ఉన్న గేదెపై పడడంతో గేదె అక్కడికక్కడే మృతి చెందింది. గేదె విలువ రూ 80 వేలు ఉంటుందని తనను ఆదుకోవాలని రైతు లింగయ్య ప్రభుత్వాన్ని కోరారు.

మొక్కలను సంరక్షించాలని ఆదేశం

సాక్షి ఎఫెక్ట్..

మర్రిగూడ : మండలంలోని దామెరభీమనపల్లి గ్రామ సమీపంలో నాటిన హరిత హారం మొక్కలకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో 'హరితహారం మొక్కలు దగ్ధం'అనే కథనం సాక్షి దినపత్రికలో గురువారం ప్రచురితమైంది. స్పందించిన ఎంపీడీఓ జె.వెంకటేశ్వర్‌రావు.. కాలిపోయిన మొక్కలు జీవం పోసుకునే విధంగా చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శి లింగస్వామికి ఆదేశాలు జారీ చేశారు. కార్యదర్శి శనివారం మొక్కలను పరిశీలించి పాదులు చేయించి నీరు పెట్టారు.

వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన ఉత్సవాలు



ప్రజాప్రతినిధులను సన్మానిస్తున్న అర్చకులు

నార్కట్‌పల్లి : మండలంలోని మాధవ ఎడవల్లి గ్రామ పంచాయతీ పరిధి నైబాయి గ్రామంలో శ్రీ ప్రసన్నాంజనేయస్వామి ఆలయ పునర్నిర్మాణం, గణపతి నవగ్రహ విగ్రహాలు, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. అర్చకులు గుండెపూడి జానకిరామశర్మ, ఉత్తరపల్లి నరసింహాచార్యుల అర్చక బృందం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి పూజలో పాల్గొన్నారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశంలు వేర్వేరుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యఅతిథులకు, గణపతి నవగ్రహాలు, ధ్వజస్తంభం, అన్నదానం దాతలు ఎర్ర వెంకట్‌రెడ్డి, పైళ్ల సత్తిరెడ్డి, పాశం గోపాల్‌డ్డిలకు ఉత్సవ నిర్వాహకులు సన్మానం చేశారు. ఈ వేడుకల్లో సర్పంచ్ సామ నరేందర్‌రెడ్డి, ఉప సర్పంచ్ సోమ బుచ్చిరెడ్డి, ఎంపీటీసీలు పుల్లెంల ముత్తయ్య, పాశం శ్రీనివాస్‌రెడ్డి, ఎర్ర వెంకట్‌రెడ్డి, లారీ అసోసియేషన్ అధ్యక్షుడు సోమ యుగేందర్‌రెడ్డి, సోమ మధుసూదన్‌రెడ్డి, సోమ వెంకట్‌రెడ్డి, కందగట్ల నర్సిరెడ్డి, పైళ్ల శ్రీనివాస్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సామ కొండల్‌రెడ్డి, నర్సిరెడ్డి, అనిల్‌రెడ్డి, లింగారెడ్డి, జక్కల గోపాల్ తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న ఐకేపీ వీఓఏల సమ్మె



కట్టంగూర్ : వినతిపత్రం అందజేస్తున్న వీఓఏలు

కట్టంగూర్ : ఐకేపీ వీఓఏలు తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మె శనివారం రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షురాలు బండ నాగమణి మాట్లాడుతూ వీఓఏలకు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీడీఓ సునితకు, ఎంపీపీ జిల్లా ముత్తిలింగయ్యకు వేర్వేరుగా వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి గద్దపాటి నాగేష్, పొడిచేటి సులోచన, కంచర్ల సుజాత, కదారి జ్యోతి తదితరుల ఉన్నారు.

వీఓఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

శాలిగౌరారం : ఐకేపీలో పనిచేస్తున్న వీబీకే, వీఓఏలకు ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలని మండలంలోని వీబీకేలు, వీఓఏలు శనివారం మండల కేంద్రంలోని స్త్రీశక్తి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఉద్యోగ భద్రత కల్పించడంతోపాటూ రూ. 26వేలు కనీస వేతనం ఇచ్చి ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎర్ర రాజు, గీతారాణి, సైదమ్మ, రేణుక, పద్మ, వరలక్ష్మి, మమత, నర్మద, శ్రీకన్య, సుజాత, పార్వతి, స్వరాజ్యం, నాగేశ్వరి, అంజమ్మ, పద్మ, విజయ, నాగరాజు, శంకర్, సైదులు, పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

చిట్యాల : మండలంలోని ఏపూరు గ్రామంలో హెల్ప్ ఏజ్ ఇండియా మైండ్ ట్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు ఉచిత వైద్య శిబిరాన్ని ఆ గ్రామ సర్పంచ్ పాలెం మాధవిమల్లేష్‌గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్లు పలువురు గ్రామస్తులకు ఆరోగ్య పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించిన అవసరమైనవారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సర్వి లింగస్వామిగౌడ్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వరావు, హెల్ప్ ఏజ్ ఇండియా ప్రొటెక్షన్ ఆఫీసర్ మనిమద్దె వేణు, డాక్టర్ మన్నే సందీప్, బండారు నాగరాజు, సిలివేరు రాజు, వర్కాల వెంకటేశం పాల్గొన్నారు.

గురుకులాల్లో కార్పొరేట్‌కు దీటుగా విద్య



విద్యార్థిని అభినందిస్తున్న జ్యోతిబా పూలే ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు

నల్లగొండ రూరల్ : గురుకుల పాఠశాలల్లో పేద విద్యార్థులకు కార్పొరేట్‌కు దీటుగా విద్యను అందిస్తున్నామని మండలంలోని అన్నారెడ్డిగూడెం మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల ప్రిన్స్‌పాల్ అద్దంకి లక్ష్మయ్య అన్నారు. శనివారం గురుకుల పాఠశాలలో వార్షికోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణతో మెలిగే ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి చేరుకుంటారని తెలిపారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రత్యేక అధికారులు ఎల్లయ్య, రాజారాం, యాదగిరి, జ్యోతి, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శాస్త్ర పాఠశాల వార్షికోత్సవం

నల్లగొండ : పట్టణంలోని ఆర్టీసీ కాలనీలో శాస్త్ర పాఠశాల రెండో వార్షికోత్సవాన్ని శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. వేడుకలకు నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జబర్దస్త్ కెవ్వు కార్తిక్ టీం సభ్యులు చేసిన కామెడీ స్కిట్లు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను అలరించాయి. పాఠశాల కరస్పాండెంట్ లింగయ్యగౌడ్, ప్రిన్సిపాల్ చిన్నయ్య చౌదరి, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, స్వప్న ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

అక్షర స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

నల్లగొండ టౌన్ : పట్టణంలోని అక్షర స్కూల్‌లో శనివారం గ్రాడ్యుయేషన్ డేను ఘనంగా నిర్వహించారు. కిండర్ గార్డెన్ విద్య పూర్తి చేసుకున్న విద్యార్థులకు కాన్వకేషన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కే.నర్సింహ, టూటౌన్ ఎస్ఐ ఏమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రైమరీ విద్యాభ్యాసంలోనే విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.సైదులు, పాఠశాల చైర్మన్ కె.లక్ష్మీనారాయణ, అకడమిక్ డైరెక్టర్ పోలోజు నాగేందర్, ప్రిన్సిపాల్ పోలోజు అనూష, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మహిళలకు అండగా ప్రజ్వల ఫౌండేషన్



అవగాహన కల్పిస్తున్న ఫౌండేషన్ ప్రతినిధులు

చండూరు : పేదరికం, ప్రేమ వ్యవహారంలో మోసపోయిన మహిళలకు అండగా ప్రజ్వల ఫౌండేషన్ ఉంటుందని ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ బలరామకృష్ణ అన్నారు. శనివారం ప్రజ్వల ఫౌండేషన్, ఐసీడీఎస్ సంయుక్త ఆధ్వర్యంలో చండూరు మున్సిపల్ పరిధిలోని కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాల, స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు, మహిళలకు అయ్యప్ప ఆలయం ఆవరణలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోసానికి గురైన మహిళలను ప్రజ్వల ఫౌండేషన్ చేరదీసి, ఉద్యోగాలు ఇప్పిస్తున్నట్లు తెలి పారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ సురేష్, అసిస్టెంట్ కో ఆర్డినేటర్ చెన్నయ్య, సిబ్బంది మేరి, రేష్మ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు సుజాత, శిరీష, టీచర్లు సునీత, కేదారి, మహేమ్మ, విజయనిర్మల, ఆస్మా బేగం, జగదీశ్వరి, కళమ్మ, సునీత పాల్గొన్నారు.

దర్వేశిపురం ఆలయం వద్ద టెండర్ ఖరారు

కనగల్ : మండలంలోని దర్వేశిపురం(పర్వతగిరి) శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానం వద్ద 2023–24 ఏడాది కాలానికి వస్తువుల విక్రయం, సేకరణ హక్కుల కోసం శనివారం టెండర్ కం వేలం నిర్వహించారు. వాహనాలకు బొట్టు పెట్టే హక్కును దర్వేశిపురం గ్రామానికి చెందిన నీలకంఠం యాదగిరి రూ.7,25,000 లకు పాట పాడి దక్కించుకున్నారు. తలనీలాలు, కొబ్బరి చిప్పలు సేకరించడం, మిఠాయి అమ్మడం, ఫొటోలు తీసేందుకు సరైన వేలం రాకపోవడంతో వాటిని వాయిదా వేసినట్లు ఆలయ ఈఓ జల్లేపల్లి జయరామయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ వెంకటలక్ష్మి, సిబ్బంది జినుకుంట్ల చంద్రయ్య, జినుకుంట్ల నాగరాజు, కూసం ఉపేందర్‌రెడ్డి, చనగోని లింగస్వామి, జినుకుంట్ల ఆంజనేయులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ ప్రైమ్ విద్యార్థి ప్రతిభ

రామగిరి(నల్లగొండ) : నల్లగొండ పట్టణంలోని చర్లపల్లి ఎస్ఆర్ ప్రైమ్ పాఠశాలకు చెందిన విద్యార్థి మ్యాథ్స్ ఒలింపియాడ్‌లో ప్రతిభ చాటాడు. ఇండియన్ బ్రిలియంట్ ఒలింపియాడ్, స్టేట్ మ్యాథ్స్ ఒలింపియాడ్‌లో పాఠశాలకు చెందిన టి.యక్షిత్‌రెడ్డి స్టేట్ టాపర్‌గా నిలిచాడు. శనివారం ఖమ్మంలో నిర్వహించిన బహుమతుల ప్రదానోత్సవంలో జిల్లా సెషన్ కోర్టు జడ్జి డాక్టర్ టి.శ్రీనివాసరావు చేతుల మీదుగా సర్టిఫికెట్ మెడల్ అందుకున్నాడు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ విద్యా సంస్థల చైర్మన్ ఎనగందుల వరదారెడ్డి, డైరెక్టర్ సంతోష్‌రెడ్డి, సీఈఓ సురేందర్‌రెడ్డి, నల్లగొండ జోనల్ ఇన్‌చార్జ్ దోనాల శ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపాల్ అరుణ్‌కుమార్, ఏఓ సరితారెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.



మెడల్ అందుకుంటున్న విద్యార్థి యక్షిత్‌రెడ్డి

సమావేశాలకు విధిగా హాజరు కావాలి

చండూరు(గట్టుప్పల) : ప్రతినెల మూడో శనివారం నిర్వహించే సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులు విధిగా హాజరు కావాలని హెచ్‌ఎం సుధాకర్‌రెడ్డి అన్నారు. శనివారం తేరట్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు గొరిగె సత్తయ్య, విద్యాకమిటీ చైర్మన్ మలిగె లింగస్వామి, ఉపాధ్యాయులు లచ్చిరాంనాయక్, సాయిరాం, నర్సింహ, రాణి, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

పునీత జోజప్ప మహోత్సవం

మర్రిగూడ : పునీత జోజప్ప మహోత్సవంలో భాగంగా శనివారం స్థానిక చర్చిలో చర్చి ఫాదర్ కొంక చిన్నయ్య ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఏసుప్రభువు విగ్రహాలను పురవీధుల గుండా ఊరేగించారు. ఈ వేడుకలకు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లమల్ల కృష్ణారెడ్డి హాజరై ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఆయనను చర్చి కమిటీ ప్రతినిధులు సన్మానించారు. ఈ మహోత్సవంలో పలువురు క్రైస్తవులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మార్నేని నిర్మలలూర్దయ్య, ప్రశాంత్, అనిల్, సుధాకర్, జోజప్ప, అనంతయ్య, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ రాష్ట్ర కోఆర్డినేటర్ ముద్దం నర్సింహగౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సిరిపంగి శ్రీనివాస్, నక్క తిరుపతయ్య, నారాయణరెడ్డి, ప్రశాంత్, ఇబ్రహిల్, సుధాకర్‌రెడ్డి, శ్రీశైలం, జిల్లా శంకర్ తదితరులు పాల్గొన్నారు.


అంగన్‌వాడీ కేంద్రంలో అన్నప్రాసన

చిట్యాల : మండలంలోని ఏపూరు గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఆరునెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని ఆ గ్రామ సర్పంచ్ పాలెం మాధవిమల్లేష్‌గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుర్వి లింగస్వామి, ఏఎన్‌ఎం పార్వతి, అంగన్‌వాడీ టీచర్లు ధనలక్ష్మీ, హంసమ్మ, ఆశ వర్కర్ జ్యోతి పాల్గొన్నారు.



అన్నప్రాసన చేస్తున్న సర్పంచ్ మాధవి

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



మహిళలను సన్మానిస్తున్న డాక్టర్ మంజుల, ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి

నకిరేకల్ : మహిళలు చైతన్యవంతులై అన్ని రంగాల్లో రాణించాలని స్త్రీ వైద్య నిపుణుల సంఘం జిల్లా కార్యదర్శి డాక్టర్ రాపోలు మంజుల, ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు అన్నారు. నకిరేకల్‌లోని గీతా మందిరంలో ఎంపీపీ శ్రీదేవి ఆధ్వర్యంలో శనివారం మహిళా దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది, మహిళా పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలను సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళలకు మహిళా చట్టాలపై అవగాహన ఉండాలన్నారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సునీత, ప్రముఖ విద్యావేత్త పూజర్ల ఉత్తర, మర్రూరు సర్పంచ్ వలిశెట్టి స్వప్న, ఎంపీటీసీలు సామ మల్లమ్మ, గాదగోని శ్రీలత, అంగన్‌వాడీ, ఆశ ప్రతినిధులు నాగమణి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

20న ఇంటర్వ్యూలు

చిట్యాల : మున్సిపాలిటీ పరిధిలో మైనార్టీ రుణాలకు దరఖాస్తు చేసుకున్నవారికి ఈ నెల 20వ తేదీన ఉదయం 11 గంటలకు చిట్యాల మున్సిపల్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ మందడి రామదుర్గారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు సకాలంలో హాజరు కావాలన్నారు.